
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 07
జనవరి 2025



## భూ బకాసురులనుండి ప్రభుత్వ స్థలాలను రక్షించాలి




## గంజాయి సరఫరా, వినియోగాన్ని
# సమూలంగా నియంత్రించాలి

- విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు
- సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి.
- రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మరింత పటిష్టమైన రక్షణ చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అడిషనల్ డీసీపీలు

3






## రైతులను మోసం చేస్తున్న
# కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటి అమలు చేయకుండా మోసం చేస్తుందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. సోమవారం తల్లాడలో ఆయన రైతులతో కలిసి కింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2లక్షల రుణమాఫీ సక్రమంగా జరగలేదని, బోనస్ కూడా కొంతమంది రైతులకే పడ్డాయి

## ప్రజావాణి దరఖాస్తులను
# పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు



# విద్యార్థులు డ్రగ్స్ మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి

**ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.**

**గోదావరిఖని ఏసీపి మడత రమేష్**



**కమాన్ పూర్ :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జూలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ . . చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మధ్యతరగతి వారే చదువుతారని తల్లిదండ్రులను వేధించకుండా పాఠశాలకు కళాశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. యువత నేడు పెడదారిన పడుతుందని గంజాయి మద్యం ధూమపానానికి అలవాటు అవుతున్నారని అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు వారి తల్లిదండ్రులు ఇస్తే తండ్రి యొక్క లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని అన్నారు ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో తల్లిదండ్రులకు ఖర్చుతో కూడిన పని అని అన్నారు. చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా బయట తిరక్కుండా చెడుగాలవాటులకు దగ్గరవుతున్నారని అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి సరైన సమాధానం చెప్పడం జరుగుతుందని అన్నారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు మరియు దినసరి కూలీలు చేసుకుంటూ మీ మిమ్మలను చదివించడం జరుగుతాయని అన్నారు. వారిని వేధించి ద్విచక్ర వాహనాలు ఇప్పించాలని కోరడం సరికాదని వారు కైకిలి కూలి చేసి మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలకు మరియు మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏ ఎస్ ఐ లు రహీం ఖలీల్ ఖాన్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ఉపనదిలో దొంగలు పడ్డారు

**-మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా**

**-నిషారాత్రిలో అడ్డుఅదుపు లేకుండా ఇసుక రవాణా**

**-రెవెన్యూ, అధికార పార్టీ నేతలు, ప్రధాన పత్రికల పాత్రికేయులు అక్రమ దందాలో మిలాకత్**

**-అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న కిన్నెరసాని**

**-గత నెల రోజులుగా యథేచ్ఛగా సాగుతున్న దందా**

**భద్రాద్రి :** ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా పిలవబడే మీడియాలో కొందరూ (ప్రధాన పత్రికలు) బూర్గంపాడు మండలంలో అక్రమాలతో రాజ్యమేలుతున్నారు. అవినీతి, అక్రమాలను వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన జర్నలిస్టులు కోట్లు సంపాదించేలనే లక్ష్యంతో అక్రమాలకు తెరలేపుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రధాన పత్రికలలో, శాటిలైట్ ఛానెల్ లో వర్కింగ్ జర్నలిస్టులుగా చలామణి అవుతూ, మీడియా అనే ముసుగు వేసుకున్న కొందరూ జర్నలిస్టులు, అధికార పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, రెవెన్యూశాఖ సిబ్బంది సహాయంతో గత నెల రోజులుగా సహజ సంపదను అక్రమంగా ఎల్లలు దాటిస్తున్నారు. తిలపాపం తలపిడికెడు అన్న చందంగా మీడియా, అధికార పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, రెవెన్యూశాఖ సిబ్బంది కలిసి నిషారాత్రిలో ఇసుకను లారీలతో డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక, నాగారం గ్రామాలోని సరిహద్దుల్లో ఉన్న కిన్నెరసాని ఉపనది నుండి అక్రమంగా ఇసుకను భారీ యంత్రాల సహాయంతో టిప్పర్లలో లోడు చేసి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు తమఖాతాలో వేసుకుంటున్నారు.

**సోంపల్లి గ్రామంలో పాత్రికేయులు అక్రమంగా ర్యాంపు**

బూర్గంపాడు మండల పరిధిలోని కిన్నెసాని పరివాహక ప్రాంతమైన సోంపల్లి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది, అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి నెల రోజులుగా అక్రమంగా ఇసుక ర్యాంపు ను ఏర్పాటు చేసుకొని జేసిబి యంత్రాలతో టిప్పర్లల్లో లోడుచేసి నిరంతరాయంగా డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన అధికారులు కంచె చేను మేసిన చందంగా అధికార పార్టీ నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే చూసే వారు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు, ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన ప్రధాన పత్రికల జర్నలిస్టులు కొందరూ మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా చేస్తుంటే స్థానిక ప్రజానీకం ఇండ్లలో దుమ్ము, దూళి, పడి రహదారులు పాడవుతున్నాయనే ఆవేదనను వ్యక్తం చేస్తూ.. బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం గాక లోలోపల మదన పడుతున్నారు.

**మాజీ జెడ్పిటిసి అక్రమ ఇసుక దందా..**

బుడ్డగూడెం గ్రామంలో అధికార పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి,అతని అనుచరులు పట్టపగలే కిన్నెరసాని ఉపనదిలో జేసిబి పెట్టి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను మైదాన ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల ప్రక్కన డంపు చేసి రాత్రి లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బుడ్డగూడెం గ్రామస్థులను ప్రసన్నం చేసుకోని, ప్రశ్నించకుండా గిరిజనులకు గోవులను కోసుకోవడాని దానంగా ఇచ్చి యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. మాజీ జెడ్పిటిసి చేసే అక్రమ దందాలకు అధికారుల సపోర్టు పుష్కలంగా ఉండడంతో ప్రశ్నించాల్సిన గొంతుకలు మూగబోతున్నాయి. అర్ధరాత్రి 2 రెండు గంటల నుండి అక్రమ ఇసుక టిప్పర్లను బుడ్డగూడెం జంక్షన్ నుండి జింకలగూడెం మీదుగా సీతారామ ప్రాజెక్టు వెంబడి రవాణా చేస్తూ చెక్ పోస్ట్ ను దాటిస్తున్నారు. ప్రధాన పత్రికల పాత్రికేయులు కావడంతో ఎవరూ నోరు మెదపడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**ఒకరిని చూసి మరోకరు ఇసుక దందా.!**

మండలంలోని ప్రధాన పత్రికల పాత్రికేయులు చేస్తున్న అక్రమ ఇసుక దందాను చూసి అదే మండలానికి చెందిన శాటిలైట్ ఛానెల్, యుట్యూబ్ ఛానెల్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులు కిన్నెరసాని ఉపనది పరివాహక గ్రామాలైన నాగారం, ఉప్పుసాక ప్రాంతాల్లో అక్రమ ఇసుక దందా తగ్గేదెలా అంటూ వారి పంథాను జులుంపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న బూర్గంపాడు మండల రెవెన్యూ అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, ప్రధాన పత్రికల జర్నలిస్టులు, శాటిలైట్ ఛానెల్, యూట్యూబ్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే మీడియా మిత్రులు అడ్డుఅదుపు లేకుండా చేసే అక్రమ ఇసుక దందాను అరికట్టాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలలో క్రాంతి విద్యార్థుల ప్రతిభ

**-అభినందించిన కరస్పాండెంట్ రవికుమార్..**




**తల్లాడ,(వైరా), జనవరి 6 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన యువజన ఉత్సవాలలో వైరా క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని, అత్యున్నత ప్రతిభ కనబరిచి వివిధ పోటీలలో బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ విభాగంలో వ్యాసరచన పోటీల్లో జాలాది అనూష ప్రథమ , పెట్రాట్రిక్ పోయెమ్ విభాగంలో ఎస్కే నగీన ప్రథమ , రంగోలి పోటీల్లో కే తిరుపతమ్మ ద్వితీయ , పోస్టర్ పెయింటింగ్ విభాగంలో నిఖిలేంద్ర ద్వితీయ, క్విజ్ పోటీల్లో ఎస్ కే రియాజ్, భాగ్యలక్ష్మి, విష్ణు తృతీయ, ఎలక్యూషన్ పోటీల్లో ఈ ప్రవీణ్ తృతీయ బహుమతులు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు , ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత రాయల రాము





**తల్లాడ, జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్):**

ఇటీవల మృతిచెందిన అన్నారు గూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండలం నాయకులు రాయల రాము ఆర్థిక సాయం అందించారు. సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు నివాళులు అర్పించారు. విజయ్ ను పరామర్శించి తన సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో దగ్గుల శ్రీనివాసరెడ్డి, తొండపు వెంకటకృష్ణ, గోవిందు సురేష్, రావుల గోపి గౌడ్, అన్నారుగూడెం గ్రామస్తులు ఉన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన

**- 2 లక్షల రుణ మాఫీ,బరోసా 15 వేలు తక్షణం అమలు చేయాలి**

**-ప్లే కార్డులు, నల్ల రిబ్బెన్ లతో రైతు నినాదాలతో నిరసన**

**కల్లూరు జనవరి 06(ప్రజా జ్యోతి):**



పట్టణంలోని మెయిన్ సెంటర్ లో డా.బి.అర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బిఅర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా 15 వేలు,రైతు రుణమాఫీ 2 లక్షలు పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూ రైతులు,బిఅర్ఎస్ నాయకులు ప్లే కార్డు లు చేత భూని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.బిఅర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిందో ఆయా హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.వారు చేసే పథకాలు అమలు కంటి తుడుపు చర్యలే తప్ప,రైతులకు కానీ,సామాన్య ప్రజలకు గానీ పూర్తి స్థాయిలో అందటం లేదని అందుకు ఉదాహరణలే రైతు ఋణ మాఫీ 2 లక్షలు,రైతు భరోసా రూ.15వేలు రైతు కూలీలకు 12 వేలు,ప్రతి మహిళలకు 2500 వంటి పథకాలు నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడమేననీ అన్నారు. మాటలగారడీలతో అరచేతిలో వైకుంఠం చూపించిన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందనీ విమర్శించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా ఇచ్చిన హామీలన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు,రై.స.స.మండల మాజీ కన్వీనర్,సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వర రావు, ఏఎంసి మాజి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు,బిఆర్ ఎస్ మండల యూత్ అద్యక్షులు పెడకంటి రామకృష్ణ,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,సీనియర్ నాయకులు మేకల కృష్ణ,మచ్చా హనుమంతరావు,కొరకొప్పు ప్రసాద్,సరాబు వేంకటేశ్వర రావు, ఉబ్బన వెంకటరత్నం,మైనార్టీ సెల్ మండల అద్యక్షులు సయ్యద్ రావూఫ్,వల్లభనేని రవి,అజ్మీరా జమలయ్య,మాజీ సర్పంచ్ లు రావి సూర్య నారాయణ,భానోత్ కృష్ణ,గంగవరపు వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి అనూష వెంకట రెడ్డి,బుర్రి నరసింహారావు,శీలం పుల్లారెడ్డి , నందిగాం ప్రసాద్,కుక్కా ఆంజారావు,కువ్వారపు విజయారావు,మోదుగు వీరయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ లు కట్టా అర్లప్ప,కొంగల లెహం,మోర్తాల పిచ్చిరెడ్డి,వార్డు సభ్యులు కొత్తపల్లి వేంకటేశ్వర్లు,దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్,పాలడుగు శంకర్ రావు,ఎస్టీ సెల్ నాయకులు భానోత్ లక్ష్మణ్ నాయక్,వాసిని నారాయణ రావు,భాణోత్ కృష్ణ (నేపాల్),ఎనుమల రాంబాబు, బోల్లం వెంకటేశ్వర్లు,బి. బంతిరామ్, సిరసాని రాజు,ఖమ్మంపాటి నాగేశ్వర రావు,బాలస్వామి, యాకోబు పట్టణ,గ్రామ శాఖల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి


**-విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు**

**-సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి.**

**-రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మరింత పటిష్టమైన రక్షణ చర్యలు**

**-వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అడిషనల్ డీసీపీలు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**






మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ డీసీపీ లు నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు పోలీస్ అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు.సైబర్ నేరాలపై అవగాహన సైబర్ నేరగాళ్ల బారిన పడ్డామని గుర్తించిన వెంటనే 1930/ లేదా https://cybercrime.gov.in/ లో నేరుగా ఫిర్యాదు చేస్తే పోయిన డబ్బు వెనక్కి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. బాధితుల ఫిర్యాదు పై స్పందించి నేరగాళ్లు వినియోగించిన బ్యాంకు ఖాతాలను గుర్తించి వాటిలో లావాదేవీలను నిలిపివేయడానికి వీలవుతుందని, బ్యాంకు ఖాతాల నుంచి మరో ఖాతాకు జరిగే లావాదేవీలను బ్యాంకులు అమోదించడానికి గంట వ్యవధి ఉంటుంది కాబట్టి నేరగాళ్లు డబ్బును మళ్ళించినా, వాటిని నగదుగా మార్చుకున్నా తిరిగి రాబట్టడానికి తొలి గంటలో ఫిర్యాదు చేయడం ఉత్తమ మార్గమని విషయం పై అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాల్లో ఎక్కువగా ఓటీపీ సంబంధించినవి, తప్పుడు సమాచారం, మోసపూరిత వాగ్ధానాలతో జరిగే లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అప్రమత్తంగా వుండాలా అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఐరాడ్) ద్వారా కారణాలు తెలుసుకుని నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాలపై విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టేందుకు జిల్లా రోడ్డు భద్రత కమిటీ పర్యవేక్షణలో అవసరమైన చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన 68 బ్లాక్ స్పాట్స్‌ను ఆయా శాఖల వారిగా బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేయడం, వేగ నియంత్రికలు, సూచిక బోర్డుల ఏర్పాటు , జాతీయ, రాష్ట్ర, ఇతర ప్రధాన రహదారులతో పాటు వివిధ గ్రామాలు, ప్రాంతాల నుంచి అనుసంధానం చేసిన రోడ్లపై అవసరమైన చోట్ల వేగ నియంత్రికలు నిర్మించాలని, ఫలితంగా వాహన చోదకుడు వేగాన్ని తగ్గించి, చుట్టుపక్కల వాహనాలను గమనించి ముందుకు వెళ్లే ఆవకాశం వుంటుందని అన్నారు. అదే సమయంలో ప్రధాన రహదారులపై హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు), దారి మలుపులను తెలిపే సూచిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లలో సీటు బెల్టు, ఇతర మోటారు వాహన చట్టంలోని నిబంధనలు అమలు చేయడం. ఈ మూడింటిని అమలు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**


ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్నా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో





డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**-రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర..**

**తల్లాడ, జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్)**

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటి అమలు చేయకుండా మోసం చేస్తుందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. సోమవారం తల్లాడలో ఆయన రైతులతో కలిసి కింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2లక్షల రుణమాఫీ సక్రమంగా జరగలేదని, బోనస్ కూడా కొంతమంది రైతులకే పడ్డాయని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు రెడ్డెమ్ వీరా మోహన్ రెడ్డి, దగ్గిదేవర వెంకట్ లాల్, గరిడేపల్లి



వెంకటేశ్వరరావు (జి.వి.ఆర్) జోనల్ పార్టీ అధ్యక్షులు దిరిశాల దాసురావు, బద్ధం కోటి రెడ్డి, రుద్రాక్ష బ్రహ్మం, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, తెలగవరం మాజీ సర్పంచ్ మువ్వ మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ ను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి జనవరి6 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని సిద్దారం గ్రామానికి చెందిన నరపుదిటి సత్యనారాయణ అనారోగ్యానికి గురికాగా, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ సోమవారం వారి స్వగృహానికి వెళ్లి,ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,కమల్ పాషా, నరుకుల్ల అప్పారావు, గండ్ర విజయ సారథి రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ డిమాండ్స్ డే ని జయప్రదం చేయండి




**సత్తుపల్లి జనవరి6 ప్రజా జ్యోతి.**

ఈనెల 9వ తారీఖున కలెక్టరేట్ లో జరిగే రైతాంగ డిమాండ్స్ డేని జయప్రదం చేయాలని,అఖిలభారత ఐక్య రైతు ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు సోమవారం పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్ల వర్గాలకు భారత వ్యవసాయాన్ని అప్పజెప్పడానికి,3 రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చాడని,వాటి వల్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారు కాబట్టి, అందరం వ్యతిరేకరించాలని అన్నారు. దొడ్డి దారిన వారికి అప్పజెప్పాలని వ్యవహరిస్తున్నాడని, అందులో భాగంగానే నేడు ఢిల్లీలో రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న,ఒక రైతుకు కనీసం మద్దతు ధర,చట్టబద్ధత కల్పించాలని 45 రోజులుగా అమరణ నిరాహార దీక్ష చేస్తున్న పట్టించుకోవడంలేదని,దీనికి నిరసనగా భారతదేశం వ్యాప్తంగా రైతాంగం తమ హక్కుల కోసం పోరాటం జరపాలని పిలుపునిచ్చారు. రైతులకు కనీసం మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించాలని,వ్యవసాయ ఖర్చులపై 50% అదనంగా కలిపి మద్దతు ధర నిర్ణయించాలని స్వామివారి సిఫారసులు చేసి,ఏళ్ళు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆ సిఫారసులను అమలు చేయకుండా రైతాంగాన్ని దగా చేస్తుందని,తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకేసారి రైతుకు ఎకరానికి 15,000 రూపాయలు ఇచ్చే హామీని అమలు చేయాలని,రెండు లక్షల పైబడిన మొత్తం రైతన్ననికి అప్పును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ సమగ్రంగా చేయాలని కోరినారు. కలెక్టరేట్ లో జరిగే రైతు డిమాండ్స్ డే ను అందరం కలిసి సమైక్యంగా జయప్రదం చేద్దామని కోరినారు. ఈ సమావేశాల్లో ఐక్య రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఓగ్గు నాగిరెడ్డి,సభ్యులు మాచినేని వెంకట నరసయ్య,గంటా శ్రీనివాసరావు,బలగాని శ్రీను, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ క్లాసును ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా




సత్తుపల్లి జనవరి6 ప్రజా జ్యోతి.

పట్టణంలోని యుపిఎస్ పాఠశాల నందు ప్రీ ప్రైమరీ క్లాస్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. చిన్నారులను కూర్చోబెట్టుకొని,వారికి ఏ బి సి డి లు దిద్ది,వారితో కాసేపు ఆటలు,పాటలతో గడిపినారు. అనంతరం పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పౌష్టికాహారం, పిల్లల పోజీషన్ చూసి మంచిగా చదువుకోవాలని చిన్నారులు తెలియజేసినారు. గురువుల మాట కచ్చితంగా వినాలని, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం పాఠశాల నందు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్క రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, విజయసారధి రెడ్డి, దూదిపాళ్ల రాంబాబు, తోట సుజలా రాణి, యూనిస్, ఉపాధ్యాయులు,పాఠశాల చిన్నారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో వేగవంతంగా ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణం

-నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



పాలేరు జనవరి 6 ప్రజా జ్యోతి

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంను అమలు చేయగా, కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణ పనులుషరవేగంగాజరుగుతున్నాయి.సోమవారం ఆ పనులను కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు, మహ్మద్ హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, పోటు లెనిన్, కొండా శ్రీనివాస్ రావు, బానోతు బాసు నాయక్, మంచానాయక్, నాగయ్య, శేకర్ రెడ్డి మోడల్ ఇంటిని పరిశీలించారు. అక్కడ పనులు చేస్తున్న వారితో మట్లాడారు. కొన్ని సూచనలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అతి త్వరలోనే గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ఉంటుందని, జనవరి 10 నాటికి ఇళ్ళు నిర్మాణం పూర్తి కావాలని బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులకు, కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి కి సూచించారు. సంక్రాంతి పండుగ లోపు మోడల్ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అతి త్వరలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇంటిని అద్భుతంగా నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి

-ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి

-కొణిజెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గ పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఎం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే. జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక

-వర్కర్స్ సంఘం మండల అధ్యక్షులుగా నెల్లూరు కోటమ్మ, ప్రధాన కార్యదర్శిగా మండవ కృష్ణకుమారి




పాలేరు జనవరి06 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సమావేశం సోమవారం కూసుమంచి లో సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మధ్య భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను, అదేవిధంగా 9,10 తరగతుల అల్పాహార బిల్లులు వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయలు చెల్లించి కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



సంఘం మండల అధ్యక్షులుగా నెల్లూరు కోటమ్మ, ప్రధాన కార్యదర్శిగా మండవ కృష్ణకుమారి, ఉపాధ్యక్షులుగా చిలక బత్తిని సునీత, పార్వతి, సహాయ కార్యదర్శిలుగా మల్లీశ్వరి, వంకా లక్ష్మీ బయమ్మ, నిర్మల. కోశాధికారిగా కంది నందిని మండల కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, బోడమ్మ, మల్లమ్మ, లక్ష్మి, జ్యోతి, శాంతమ్మ, సుగుణ, వీరమ్మ, చావాలి, సునీత, రాములమ్మ, పుష్ప, లక్ష్మీ బయమ్మ, మండవ కళ్యాణి, జడ్ పూల శాంతమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నెల్లూరి కోటమ్మ, మండవ కృష్ణకుమారి పేర్కొన్నారు.

# అమ్మన్యూస్, మహా పత్రిక క్యాలెండర్ ను అవిష్కరించిన అధికారులు

పాలేరు జనవరి 6 ప్రజా జ్యోతి





అమ్మన్యూస్, మహా తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు అవిష్కరించారు. కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నాగరాజు, రెండవ ఎస్ఐ శ్రీధర్ చారి, సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జర్నలిస్టుల సమక్షంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో రామచంద్రయ్య మాట్లాడుతూ మహా పత్రిక, అమ్మన్యూస్ చానల్ యాజమాన్యంకు , పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు వార్తలు రాయాలని కోరారు. వార్తల్లో వాస్తవాలు రాయాలని, మంచి వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. మీడియా వారికి కచ్చితంగా అన్ని రకాలుగా ప్రజల తరుపున సహాయసహకారాలను అందిస్తామని, ఏదైనా ప్రజల సమస్యలను గుర్తి తమ దృష్టికి తీసుకువస్తే కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహా రిపోర్టర్ , సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య, అమ్మ న్యూస్ చానల్ పాలేరు నియోజకవర్గ రిపోర్టర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్వపల్లి జనార్ధన్, జర్నలిస్టులు కొండా శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్లు, భూక్యా రాజేష్ రాథోడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్యకు నివాళులర్పించిన మారెళ్ళ లక్ష్మణరావు, జర్నలిస్టులు





తల్లాడ, జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్):

అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, దాసరి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు హాజరై నివాళులు అర్పించారు. విజయ్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో స్థానికులు వెంకటరత్నం,రాకేష్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

# భూ బకాసురులనుండి ప్రభుత్వ స్థలాలను రక్షించాలి

– సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి డిమాండ్

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి




ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న ఆక్రమణదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను రక్షణ కల్పించాలని సిపిఐ నాయకులు బెజవాడ రవి డిమాండ్ చేశారు మధిరలో వివిధ ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భూముల వివరాలను తెలియజేశారు బెజవాడ రవి మధిర పట్టణంలో హిందూ స్మశానవాటికకు సంభందించిన 10 ఎకరాలు 26 కుంటల భూమిలో కొంతభాగాన్ని. 2)మధిర SC కాలనీ నుండి మార్కెట్ యార్డ్ వరకూ గల డొంకను. మధిర చెరువు అలుగు, పక్కనగలకడొంకనుభరత్ కాలేజీ దగ్గర ఉన్నటువంటి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి చెందిన షుమారు 2 ఎకరాల భూమిలో కొంతభాగాన్ని. కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రియాలెస్టేట్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని, అట్టి ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని బెజవాడ రవి డిమాండ్ చేశారు.ఈరోజు ప్రజావాణి సందర్భంగా మధిర తహసీల్దార్ ఆఫీస్ నందు మధిర తహసీల్దార్ కి సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ సహాయకార్యదర్శి మంగళగిరి రామానుజం, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు సిరివేరు శ్రీను పాల్గొన్నారు.

# జీళ్ళచెర్వు లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

–అందజేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంఛార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పాలేరు జనవరి 6 ప్రజా జ్యోతి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలంలో జీళ్ళచెరువు గ్రామానికి చెందిన బి. వెంకన్నకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణి చేశారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన బి. వెంకన్నకు రూ.20వేల చెక్కును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సు మేరకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. సోమవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా లబ్దిదారుడికి గ్రామ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుడికి కార్మికుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ నివాళులు



తల్లాడ, జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్):

అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య దశదినకర్మకు పంచాయతీ కార్మికుల సంఘం తల్లాడ మండల అధ్యక్షుడు ఇమ్మడి రామకృష్ణ హాజరై నివాళులు అర్పించారు. సోమవారం అన్నారుగూడెంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి తమ వంతు సాయంగా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం నాయకులు బొగ్గుల కృష్ణ రెడ్డి, ప్రధాన కార్య దర్శి లాజర్ ,సైదులు, బుజ్జి, ఆరోన్, చిట్టి, దాసు, రమేష్, ప్రభాకర్, రాజా, తదితరులు ఉన్నారు.

## ఖమ్మంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాల జేఏసీ పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టె సుధాకర్ దాసరి శ్రీనివాస్ గాదరి బాబు కరాటే వేణు జమ్మి వీరబాబు పేరం మల్లయ్య కుమ్మరి వీరబాబు దారా సంజీవరావు నల్లపు రమేష్ బింద రమేష్ చింతపల్లి వెంకన్న నారుమల్ల వెంకన్న మీనయ్య తోగరు భాస్కర్ ఫిరంగి నరసింహారావు మున్నా అంతోటి నవీన్ సైదా చప్పిడి ప్రభాకర్ జి శ్రీనివాస్ పి ఉపేందర్ జంగం రమేష్ తొగరు రమేష్ చింతల రవి ఎజ్జు ఏలియా కొర్లపాటి చిరంజీవి కొట్టె నాగేందర్ నామ ఏసురత్నం కొప్పుల రామారావు జి అంజి చింతమల్ల బాబు అంబడపూడి పేతురు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

-నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు ప్రారంభం.
-ఎంఈఓ ,డి.జయరాజు.




కారేపల్లి,జనవరి 6, ప్రజా జ్యోతి:

పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ లను ప్రారంభించారు.మండల కేంద్రమైన మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు సమక్షంలో 28 మంది నూతన ఉపాధ్యాయులకు సేవాగ్రంథ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం మండల శాఖ ఆధ్వర్యంలో జరపగా విధి విధానాలపై ఎంఈఓ చర్చించారు. ఉపాధ్యాయుల విధిగా సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బాలిని వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్,మండల కార్యవర్గ సభ్యులు ఎల్.లక్ష్మణ్,ఎ.సతీష్,ఎ.శంకర్, టి.రమేష్,బి.రాజ్ కుమార్,శ్రీలత,బి.అనూష తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

కారేపల్లి,జనవరి 06, ప్రజా జ్యోతి:

టాస్క్ ఫోర్స్,స్థానిక పోలీసుల దాడుల్లో భారీగా రేషన్ బియ్యం పట్టుకున్నారు.దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని ఆదివారం రాత్రి లారీ(%ఊా 02%0009)ట్రాలీ(%శాా 02%3691) సహాయంతో తరలిస్తుండగా పంతులు నాయక తండా సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు.దీనికి సంబంధించిన డ్రైవర్లు సంతోష్,భూక్య నాగరాజు,నిర్వాహకుడు బానోత్ కోటేష్ లు అక్రమంగా 28.8 టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారన్నారు.రెండు వాహనాలను కారేపల్లి పోలీస్ స్టేషన్ క తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారామ్ తెలిపారు.



# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ




కల్లూరు జనవరి 06(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయతీలోని చైతన్య నగర్ లో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేబీ సరోజిని జ్ఞాపకార్థం కుమారుడు చైతన్య దాతృత్వంతో 50 మంది వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు,అనాథలకు చలి భారిన పడకుండా కాపాడేందుకు




రాజస్థానీ రగ్గలను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు,కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ కువ్వారపు శ్రీనివాసరావు,గోపాల్ రావు,మేక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

– జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లా కాంగ్రెస్ కమిటీ,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ,దిష్టి బొమ్మ దగ్ధం ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మాజీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి ప్రియాంక గాంధీ పై వాద్రా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ, మహిళల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ మరియు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ లు మాట్లాడుతూ బీజేపీ నాయకులకు మహిళలంటే చిన్న చూపు చూస్తుందని, ఇప్పటికైనా అనుచిత వాఖ్యలు చేసిన అభ్యర్థి టికెట్ను రద్దు చేయాలని రానున్న రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని బీజేపి ప్రభుత్వం మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ , కిసాన్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, సేవాదళ్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, కన్నం వైష్ణవిప్రసన్న, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, భవాని, ప్రతిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, లక్ష్మి, నాగమణి, నీలవేణి, సుగుణ, ఉమాదేవి, జ్యోష్ణ, సమీరా, రహేమా, వాసిం, గద్దం వెంకటయ్య, మహమూద్, సంపటం నరసింహారావు, నూకారపు వేంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు,





జహీర్ భాయ్, రజి భాయ్, యశ్వంత్, సాయి, సురేష్ నాయక్, జాని, పాషా, మండపల్లి నాగమణి, తూములూరి లక్ష్మి నరసింహారావు, ఏలూరి రవి కుమార్, కిలారి అనిల్ , దొడ్డా ప్రవీణ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, బోడేపూడి రాజా,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిల అవార్డు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



రచన గాయకుడు ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిల అవార్డు లభించింది. కడు భీవరికంతో పుట్టి రెక్కాడితే డొక్కాడని నాగేశ్వరరావు ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామనికి చెందినవాడు. తను నమ్ముకున్న గాళానే కన్నతల్లిగా భావించి " పాటకే ప్రాణంగా ఆటనే ఆయువు గా పెట్టుకొని బ్రతుకుతున్న బొడ్డు నాగేశ్వరరావుకు ఫీపుల్స్ మూమెంట్స్ సంస్థ అధ్యర్యంలో ప్రతి యేటా సామాజిక కళారంగాలలో విశిష్ట సేవలు చేసిన వారికి పురస్కారం ఈ ఏడాది బొడ్డు నాగేశ్వరరావుకు వరించింది. ముస్మాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్యర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరరావు కు ఈ పురస్కారం అందుకునాడు. నాగేశ్వరరావు గత 20 సంవత్సరములగా వివిధ కళారూపాలు, సామాజిక కార్యక్రమాలు ద్వారా తను వ్రాసి పాడిన ఉద్యమ గీతాలు, కరోనా మహ్మామారిపై వ్రాసిన పాటలు ఆకట్టుకున్నాయి. దేశానికి వెన్నుముక అయినా రైతు, జవాన్లపై పాడిన గీతాలు బతుకమ్మ పాటలు, సామాజిక గీతాలకు ఈ అవార్డు లభించింది. నాగేశ్వరరావుకు ఈ అవార్డు లభించడం పట్ల నాతోటి కళాకారులు, స్నేహితులు, ప్రజా పతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.

# పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణం టి జి ఎస్ ఆర్ టి సి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సంక్రాంతి పండుగ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులను నడపనుంది.కాగా, ఈ పండుగ రోజుల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లో మాత్రం 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపింది.లిరోజువారీ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉండవని స్పష్టం చేసింది.

# కబడ్డీ, క్రికెట్ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించిన సూరంశెట్టికిషోర్



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 10 మండలాల స్థాయి బోనకల్, వైరా, చింతకాని, మధిర, ఎరుపాలెం,, కొణిజర్ల, ముదిగొండ, వత్సవాయి, తల్లాడ మండలాలకు క్రికెట్ కబడ్డీ జనవరి 11,12,13,14,15 తేదీలలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆవిష్కరించారు. క్రికెట్ ప్రథమ బహుమతి 15 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి ఎనిమిది వేల రూపాయలు కబడ్డీ ప్రథమ బహుమతి 15వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 8000 రూపాయలు . బహుమతులను ది 15-1- 2025 బుధవారం రాత్రి 7 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కచేతుల మీదుగా విజేతలకు అందజేయబడును. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదురి శీను పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మాగం ప్రసాద్ మైలవరపు చక్రి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ మెండెం ఎంకన్న, గౌసుద్దీన్, వడ్డెబోయిన భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మెట్రో దినపత్రిక **2025** క్యాలెండర్ ని ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మెట్రో దిన పత్రిక ఖమ్మం జిల్లా ప్రతినిధి వెంకటేశ్వర రెడ్డి, బ్యూరో సంజీవరెడ్డి, కలెక్టరేట్ రిపోర్టర్ టి. సురేష్, టౌన్ రిపోర్టర్ డి. వాసు నాయక్, కొణిజర్ల రిపోర్టర్ నూనె నాగేశ్వర రావు, రఘునాథపాలెం రిపోర్టర్ వెంకటేశ్వర రావు, పాలేరు ఆర్ సి రమేష్, వాయిస్ ఆఫ్ వర్డ్స్ జిల్లా బ్యూరో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ల నొప్పులకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో మేలు

-యశోద ఆస్పత్రి డాక్టర్ దాచేపల్లి సునీల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



ప్రజా జ్యోతి

మోకాలు నొప్పులతో బాధపడే వారికి అత్యాధునిక పద్ధతి అయిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని సోమాజిగూడ యశోద ఆసుపత్రి డాక్టర్ దాచేపల్లి సునీల్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ జాజు హోటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన అనంతరం **10** సంవత్సరాలు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందానని **2014**లో భారతదేశానికి వచ్చి ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి **18000** పైగా చేశానని తెలిపారు. భారతదేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి బ్రైటింగ్ టన్ హాస్పిటల్ మాంచెస్టర్ ఉత్తర కొరియా వారు ఆరు నెలల క్రితం నా సేవల గాను స్వర్ణ పథకం అదేవిధంగా టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ సైన్స్ వారు నా సేవలో ఒక నెల క్రితం లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవార్డుని అందించారని పేర్కొన్నారు. మోకాళ్ళ అరుగుదలను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిత్య జీవితంలో ఇబ్బందుల కు గురికాకుండా ఉండాలంటే ఈ పద్ధతి ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ ఆపరేషన్ అనంతరం స్వల్ప సమయంలో ఫిజియోథెరపి పద్ధతి ద్వారా ఆపరేషన్ చేసుకున్న పేషెంట్స్ త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని, ఇటీవల సూర్యపేట కు చెందిన అర్చకులు మంత్రమూర్తి శంకరమూర్తి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి సంజీవరావు, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆపరేషన్ అనంతరం త్వరగా కోలుకున్నామని చెప్పారు. ఆరోగ్య భద్రత, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్, ఈ హెచ్ ఎస్, అన్ని రకాల ఇన్సూరెన్సులు వర్తిస్తాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ యు, పరమేష్ అసిస్టెంట్ మేనేజర్ టి. రాంప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.